క్లుప్తంగా

ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కిరణ్

ఎచ్చెర్ల: లావేరు మండలం చెల్లయ్యమ్మ అగ్రహారం (కొత్తపేట)లో శుక్రవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మీసాల సీతంనాయుడు, మురపాక పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి పెయ్యిల లక్ష్మణరావు, చిన్నయ్యపేట సర్పంచ్ కళిశెట్టి భాస్కరరావు, నాయకులు బాలి శ్రీనివాసనాయుడు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధ్యానంపై శిక్షణ



ధ్యానం చేస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులకు శుక్రవారం ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ మూమెంట్, శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో ట్రైనర్లు మాట్లాడుతూ ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో శిక్షకులు బింధుమాదవి, రామలక్ష్మీ, ప్రిన్సిపాల్ రాం ప్రసాద్, రామరాజు, ఎ.బాలరాజు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణోత్సవానికి పందిరి రాట



పందిరి రాట వేస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటివీధిలో షిరిడీ సాయి బాబా ఆలయ ఆవరణలో సీతారాముల కల్యాణ మహోత్సవం ఈ 22న జరగనుందని నిర్వాహకులు తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం పందిరి రాట వేశారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రైతుల పక్షపాతి నర్సింగరావు



గొండు నర్సింగరావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

గార: రైతుల కోసం నిత్యం పరితపించిన వ్యక్తి దివంగత ఎమ్మెల్సీ గొండు నర్సింగరావు అని గార ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శుక్రవారం అంపోలులోని నర్సింగరావు ఘాట్ వద్ద తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుమారులు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి దంపతులు, గొండు వాసుదేవరావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఎచ్చెర్ల క్యాంపస్: జరజాం వైఎస్సార్ సీపీ నాయకుడు సీరపు తిరుపతిరావు కంటి శస్త్ర చికిత్స చేయించుకోవడంతో శుక్రవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట ఎంపీటీసీ సీరపు శ్రీరామ్మూర్తి, నాయకులు గొలివి రామకృష్ణ ఉన్నారు.

మద్యం పట్టివేత

ఎచ్చెర్ల: లావేరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దల్లి శంకర్ వద్ద రూ.19,200 విలువైన 68 మద్యం బాటిళ్ల టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. బుడుమూరు నుంచి లక్ష్మీపురం వెళ్లే రహదారిలో పట్టుకుని లావేరు పోలీసులకు అప్పగించారు. ఎస్సై స్వామినాయుడు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంతోషిమాతకు పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని సంతోషిమాత ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ నేతృత్వంలో మూలవిరాట్టుకు నమక చమక సహిత పంచ సూక్తాలతో అభిషేకాలు నిర్వహించి అష్టోత్తర శతనామాలతో కుంకుమ పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అమ్మవారిని సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించారు.

టీడీపీ మాయమాటలను నమ్మవద్దు



ఎచ్చెర్ల క్యాంపస్: కొత్తపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- వైఎస్సార్ సీపీతోనే సంక్షేమాభివృద్ధి
- ఎన్నికల ప్రచారంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ప్రచార పర్వం

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ చెప్పారు. కొత్తపేట, భగీరథపురం గ్రామ పంచాయతీల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ఐదేళ్ల పాలనలో పేదలకు సంక్షేమం దూరం చేసిందన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో విధ్వంస పాలన సాగించారని చెప్పారు. కూటమి పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ మోసాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేస్తే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, రాష్ట్ర ఉమెన్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బల్లాడ హేమమాలినీ రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకరరావు, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, నాయకులు బొడ్డేపల్లి సుధాకర్, సర్పంచ్ బొడ్డేపల్లి గజలక్ష్మి, ఎంపీటీసీ గురుగుబెల్లి నర్సింగరావు, గుండ రవి, శీరపు శ్రీరామ్మూర్తి, బోర గన్నయ్య, నక్క కృష్ణమూర్తి, సీపాన ఎర్రన్నాయుడు, పంచాది నరసింహమూర్తి, పైడి మురళి, బోచ్చ నర్సింగ రెడ్డి, బగ్గు రాజారావు, పంచిరెడ్డి రాంబాబు, బోర గొవింద్, జరగుళ్ల కృష్ణారావు, వావిలపల్లి రామారావు, నేతింటి నీలం, భగీరథపురం సర్పంచ్ నక్క భారతి, బోర సాయిరాం, డొంక వెంకటరమణ పాల్గొన్నారు.



రణస్థలం: వై.లంకపేట గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: పైడిభీమవరంలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ పరిమళ

రణస్థలం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా పరిపాలిస్తున్న సీఎం జగనన్న పరిపాలనకు సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రజలంతా ముక్తకంఠంతో చెప్పడం ఆనందంగా ఉందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం కోటపాలెం పంచాయతీలోని వై.లంకపేట, పాతర్లపల్లి పంచాయతీలోని సూరంపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గొర్లె జగదీష్, రాధాకృష్ణ, నాయకులు మహంతయ్య, లంక అప్పలనాయుడు, ముఠామేస్త్రీ పాల్గొన్నారు.

రణస్థలం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, పేదల పక్షపాతిగా ఉన్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని రణస్థలం ఎంపీపీ పిన్నింటి రజిని, మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ తెలిపారు. పైడిభీమవరం పంచాయతీలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఉపాధి హామీ వేతనదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి లంకలపల్లి ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా కార్యదర్శి గురాన మానస, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం



శ్రీకాకుళం రూరల్: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్/గార: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మంత్రి ధర్మాన ప్రసాదరావును గెలిపించుకుందామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం సింగుపురం పంచాయతీ పరిసర ప్రాంతాలకు చెందిన ఉపాధి హామీ వేతనదారులతో సమావేశం నిర్వహించారు. ఐదేళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 99 శాతం హామీలను నెరవేర్చామని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రుప్ప దివ్య, మూకళ్ల తాతబాబు, బగ్గు అప్పారావు, అల్లు లక్ష్మీనారాయణ, చిట్టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గార మండలం వాడాడ పంచాయతీలో ఉపాధి హామీ వేతనదారులతో యువనేత మాట్లాడారు. దేశంలోనే ఇంత పారదర్శకంగా పథకాలు అమలుచేసే రాష్ట్రం ఎక్కడా లేదన్నారు. నవరత్నాలు పథకం ద్వారా ప్రతి ఇంటికి ఆర్థిక భరోసా కల్పించామన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ధర్మాన ప్రసాదరావు, ఎంపీగా పేరాడ తిలక్‌లను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకాన సురేష్, బిన్నాడ తేజ, చింతనిప్పుల దాసు, ఎంపీటీసీ బలివాడ సూర్యకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.



చాపురం పంచాయతీ డీసీసీబీ కాలనీ పరిసర ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన కోడలు సుశ్రీ

ఉత్సాహంగా ఫేర్‌వెల్ డే

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్.రజిని అన్నారు. ఇంగ్లీష్ విభాగంలో శుక్రవారం సీనియర్ విద్యార్థుల ఫేర్‌వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషపై పట్టు సాధిస్తే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రెక్టార్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య మాట్లాడుతూ ఇంగ్లీష్ పీజీ పూర్తిచేసిన విద్యార్థులు నెట్, సెట్ వంటి అర్హతలు, డాక్టరేట్ వంటి ఉన్నత విద్యకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత పాల్గొన్నారు.

అగ్నిమాపక పరికరాలపై అవగాహన

రణస్థలం: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తతోపాటు పరికరాలు వినియోగమూ కీలకమేనని రణస్థలం అగ్నిమాపక అధికారి పైల అశోక్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రణస్థలంలోని పీవీఆర్ రామ్మోహన్ ఆస్పత్రి, పాతర్లపల్లి పీహెచ్‌సీల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు చేయాల్సిన నివారణ అంశాలపై వైద్యులకు శుక్రవారం అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల నివారణ, పరికరాల వినియోగంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అత్యవసర సమయాల్లో రోగులను ఎలా రక్షించాల్లో డెమో చేసి చూపించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పరికరాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎంపీ అభ్యర్థి తిలక్‌కు అభినందనలు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌కు గ్యాస్ డీలర్ల సంఘం అధ్యక్షుడు దుప్పల రవీంద్ర శుక్రవారం శ్రీకాకుళం నగరంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం టౌన్‌హాల్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. కార్యక్రమంలో తూర్పుకాపు, కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, ఊన్న నాగరాజు, జె.ఎం.శ్రీనివాస్, అంధవరపు రమేష్, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



తిలక్‌ను కలిసిన దుప్పల రవీంద్ర

భక్తిశ్రద్ధలతో సీతారాముల రథోత్సవం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో కోదండ రామాలయంలో జరుగుతున్న శ్రీరామచంద్ర స్వామి వార్షిక కల్యాణోత్సవాల సందర్భంగా శుక్రవారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకులు శేషాచార్యులు ఆధ్వర్యంలో సీతారామ లక్ష్మణుల ఉత్సవమూర్తులను రథంపై ఉంచి ఊరేగించారు. కార్యక్రమంలో ఈఓ గురునాధరావు, భక్తబృందం పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

ఎచ్చెర్ల: మండలంలోని కేశవరావుపేటలో సీతారాముల కల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రామమందిరంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం ఆవరణలో కల్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. సర్పంచ్ పైడి భాస్కరరావు, భక్తులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం కల్చరల్: రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



ఎచ్చెర్ల: కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

ఓటింగ్ శాతం మరింత పెరగాలి



కళాశాల మైదానంలో ఓటేద్దాం రూపంలో కూర్చున్న విద్యార్థులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని ఓటింగ్ శాతం పెంచాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ పిలుపునిచ్చారు. శుక్రవారం శ్రీకాకుళం ఏడు రోడ్ల కూడలిలో ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, జిల్లా అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అందరి చేతిలో ఆయుధం ఓటు అని, 18 ఏళ్లు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ నాడు ఓటు వేయాలన్నారు. 2019 ఎన్నికల కన్నా ఓటింగ్ శాతం మరింత పెరగాలన్నారు ప్రతి ఒక్కరిలో ఓటు హక్కుపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ స్వీప్ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, డీఈఓ వెంకటేశ్వరరావు, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు కవిత, నెహ్రూ యువ కేంద్రం కో–ఆర్డినేటర్ ఉజ్వల్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిని గడ్డమ్మ, ముఖ్య ప్రణాళిక అధికారిని ప్రసన్నలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతిరావు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అంబేడ్కర్ యూనివర్సిటీ, వెంకటేశ్వర, శివాని ఇంజినీరింగ్ కళాశాలలు, ఆదిత్య, ప్రతిభ, సన్ డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ పురుషుల కళాశాల, మహిళా కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

అద్భుతం.. ఆదిత్యుని పరిణయం

- రుగ్వేద పూర్వకంగా సూర్యనారాయణ స్వామి కల్యాణం
- పట్టువస్త్రాలను సమర్పించిన డిప్యూటీ కమిషనర్ దంపతులు



పట్టువస్త్రాలను సమర్పిస్తున్న ఈవో/డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ దంపతులు



తిరువీధి సేవలో ఈవో చంద్రశేఖర్, ప్రధానార్చకులు శంకరశర్మ తదితరులు

అరసవల్లి: సర్వలోకాలకు వెలుగులు పంచే ప్రత్యక్ష దైవం సూర్యనారాయణ స్వామి ఉషా, పద్మిని, ఛాయా దేవేరుల కళ్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి అంగరంగవైభవంగా జరిగింది. క్రోధి నామ సంవత్సర చైత్ర శుద్ధ ఏకాదశి శుక్రవారం రాత్రి 9 గంటల సుమూహూర్తాన అనివెట్టి మండపం వేదికగా ఆదిత్యుని కల్యాణమూర్తులుగా భక్తులకు దర్శనమిస్తూ ఆశీర్వదించారు. వందలాది మంది భక్తులు రూ.500 చెల్లించి సతీసమేతంగా పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో అర్చకబృందం, వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ సాగిన ఈ కల్యాణోత్సవానికి ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్, ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముందుగా ఈవో/డిప్యూటీ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్, అరుణ దంపతులు స్వామివారికి సంప్రదాయ పట్టువస్త్రాలను సమర్పించారు. ఉత్సవమూర్తులను 11 రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారి కల్యాణ తంతు రుగ్వేదం ప్రకారం ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణ సేవలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు, స్వామి వారి శేషవస్త్రాలు అందజేశారు.

గజ, హనుమ వాహనాలపై ఊరేగుతూ...

కల్యాణానికి ముందు సాయంత్రం 7.30 గంటల సమయంలో ఆదిత్యున్ని హనుమ వాహనంపైన, ముగ్గురు దేవేరులను గజవాహనంపై మాడవీధుల్లో తిరువీధి నిర్వహించారు. ఈవో చంద్రశేఖర్ స్వయంగా ఊరేగింపు వాహనాన్ని మోస్తూ ముందుకు సాగారు. దారి పొడవునా భక్తులు ఉత్సవ మూర్తులకు హారతినిచ్చారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఇప్పిలి జోగి సన్యాసిరావు, ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు ద్వారపు అనురాధ, ఆలయ సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు, అర్చకులు ఇప్పిలి నగేష్ కాశ్యప శర్మ, సాందీప్ శర్మ, రంజిత్ శర్మ, ఫణీంద్ర శర్మ, క్షేమేంద్ర శర్మ, షణ్ముఖ శర్మ, నేతేటి హరి ప్రసాద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఆదర్శ పాఠశాలలో ప్రవేశపరీక్ష రేపు

జి.సిగడాం: ఆంధ్రప్రదేశ్ మోడల్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశపరీక్ష ఈ నెల 21న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నా శామ్యూల్ లెంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఉదయం 9 గంటలకు హాజరుకావాలని, 10 నుంచి 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఆదిత్యుని సన్నిధిలో రెవెన్యూ ఇంటెలిజెన్స్ డీడీ

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని కేంద్ర ప్రభుత్వ రెవెన్యూ ఇంటిలిజెన్స్ డిప్యూటీ డైరెక్టర్ పూజా పుండ్కర్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈమెకు ఆలయ సంప్రదాయం ప్రకారం గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. అర్చకులు ఇప్పిలి క్షేమేంద్ర శర్మ ఆలయ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు, బి.ఎస్.చక్రవర్తి పాల్గొన్నారు.



డీడీకి జ్ఞాపిక అందజేస్తున్న కృష్ణమాచార్యులు

ఎస్పీని కలిసిన ఎన్నికల పరిశీలకుడు



ఎస్పీ రాధికను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రవణకుమార్

శ్రీకాకుళం క్రైమ్: సార్వత్రిక ఎన్నికలు–2024 శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల (వ్యయం) పరిశీలకులు కె.కె.శ్రవణకుమార్ జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధికను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎన్నికల సంసిద్ధతపై చర్చించారు.